# కళ్యాణ ఘడియ!

★

రచన : శ్రీ ఐ. ఎల్. ఎస్. చంద్రశేఖర్



'ట్రిక్...టక్' గోడగడియారం పెండ్యూలమ్ శబ్దం వినిపిస్తోంది. అంతకుమించి ఏం శబ్దంలేదు. విజయకు నిద్ర పట్టడంలేదు. ఆ అందమయిన అమ్మాయి మనసు నిండా ఆలోచనలు. ఆమె ఆలోచనలన్నీ రమేష్ చుట్టూ పరిభ్రమిస్తున్నాయ్.

అతను ఎంత సహృదయుడు! అతని అందమయిన రూపం మెదిలి తన్నేదో గిలిగింతలు పెడుతున్నట్లుగా అనిపించింది.

'టంగ్...' గోడగడియారం ఒక గంట కొట్టింది.

విజయ ఊహల్నించి తేరుకుంది.

ఆమె ముఖంలో చిరునవ్వు!

ఒక ప్రక్కకు తిరిగి పడుకుని నిద్రకు ఉపక్రమించింది.

కానీ-నిద్రాదేవి ప్రసన్నం కాలేదు!

మళ్ళీ ఆలోచనలు మిన్నుమిట్టాయ్! ఆమెకు ఒక్కసారిగా ఆశ్చర్యం, ఆనందం, సంతోషం కలిగాయ్! ఇంక ఈ జన్మలో తనకు పెళ్ళికాదనుకుంది. కానీ రమేష్ ఎంత సహృదయుడు! అతనిపట్ల కృతజ్ఞతా భావం నెలకొంది.

ఆమె శతవిధాల ప్రయత్నిస్తోంది నిద్రకు.

కానీ—నిద్ర పట్టడంలేదు.

ఈ రోజు మధ్యాహ్నం జరిగింది గుర్తొచ్చింది ఆమెకు.

* * *

ఆటో ఇంటి ముందుకు వచ్చి ఆగింది. రమేష్ అందులోంచి దిగాడు.

ఆటో శబ్దం విని బయటికి వచ్చింది విజయ. ఆమెను చూస్తూనే అతను చిరునవ్వు నవ్వాడు. ఆమె ప్రతినవ్వు నవ్వింది.

గేటువరకు వెళ్ళి అతన్ని వెంటబెట్టుకుని ఇంట్లోకి వచ్చింది. సోఫాలో కూర్చుని వున్నాడు విజయ తండ్రి రఘురామయ్యగారు.

'నాన్నా! ఈయనే రమేష్‌గారు' తండ్రికి చెప్పింది.

'నమస్కారమండీ!'

'రా బాబు కూర్చో' అంటూ రఘురామయ్య ఎదురుగా వున్న కుర్చీ చూపించాడు.

'ఏంచేస్తున్నావు బాబు?'

'రిజిస్ట్రార్ ఆఫీసులో పనిచేస్తున్నానండి!'

'మీ అమ్మా నాన్నా...' అడిగాడు రఘురామయ్య.

'వారు మా సొంతవూళ్ళో వున్నారండి...నేనొక్కడినే ఇక్కడ రూం తీసుకుని వున్నాను.'

'చెయి కాల్చుకోవడమేనా లేక' అర్థంతరంగా ఆగాడు!

'లేదండీ హోటలు తిండే' అర్థమైందన్నట్లుగా జవాబు చెప్పాడు రమేష్.

'మరి అమ్మాయి విషయం నీకు...'

'అంతా విజయ చెప్పిందండి.'

'మీ అమ్మ నాన్నగార్లకు ఈ విషయం చెప్తే?'

అంతా లెటర్ రాశానండి...మా నాన్నగారు నీ యిష్టం నీకు నచ్చితే నాకు నచ్చినట్లే, వాళ్ళు తాంబూలాలు పుచ్చుకోడానికి ఎప్పుడు రమ్మంటారో కనుక్కుని ఉత్తరం వ్రాయి ఆ రోజువచ్చి తాంబూలాలు తీసుకుని ముహూర్తం పెట్టుకుందాం అని ఉత్తరం వ్రాశారండి మా నాన్నగారు.

అంతలో—

విజయ స్వీట్స్, పకోడి ప్లేట్స్ తీసుకువచ్చి చెరొకటి యిచ్చింది.

'ఎందుకండీ ఇపుడివన్నీ' మొగమాటపడ్డాడు.

'పర్వాలేదులే బాబు.'

మాట్లాడుతూ టిఫెన్ తినడం ముగించారు. ఈలోగా విజయ కాఫీ పట్టుకు వచ్చింది.

'మీ అమ్మ వంటింటికే అతుక్కుపోయింది. ఇంక బయటకు రమ్మను' రఘురామయ్య అన్నాడు.

'అబ్బబ్బ...ఏవి తొందరే మీకు...' అంటూ హాల్లోకి వచ్చింది రాఘురామయ్య భార్య సావిత్రమ్మ.

'మా ఆవిడ బాబు.'

'నమస్కారమండీ!' చేతులు జోడించాడు.

'మంచిది నాయనా!'

కొంచంసేపు మాటాడి 'ఇంక సెలవు తీసుకుంటానండి అంటూ బయలుదేరాడు రమేష్.

'మంచిది బాబు! నేను శాస్త్రులుగారిని కలిసి మంచి రోజులు కనుక్కొని నీకు కబురుపెడ్తాను' అన్నాడు.

ముగ్గురు సాగనంపారు రమేష్‌ను.

* * *


విజయ ఆలోచనలనుండి తేరుకుంది. మంచం దిగి మంచినీళ్ళు త్రాగి మళ్ళీ పడుకుంది. నిద్ర ససేమిరా నీ వద్దకు రాను అని మొరాయిస్తోంది.

టక్...టక్' గడియారం చేస్తోన్న శబ్దం.

ఆమెకు గతం ఒక్కసారి కళ్ళముందు మెదిలింది.

* * *

విజయ డిగ్రీ కాలేజిలో చేరింది. ఆ రోజే కాలేజీ మొదటి రోజు! ఆమెకు అంతా క్రొత్తగా వుంది. కొత్త



వూరు, కొత్త కాలేజి, కొత్త మనుషులు! అంతా కొత్తగానూ వింతగానూ వుంది.

కాలేజి ఆవరణలో అడుగిడింది.

కొంతమంది అమ్మాయిలు గుంపులు గుంపులుగా నిలబడి ఏదో చర్చించుకుంటున్నారు.

ఇంకొంతమంది వచ్చేపొయ్యే వారిమీద కామెంట్లు విసురుతున్నారు.

విజయకు ఇవేమీ పట్టడంలేదు. తలవంచుకు నడుస్తోంది. ఒకచోట అమ్మాయిలంతా గుంపులుగా నిలబడి మాట్లాడుకుంటున్నారు. విజయ అటుకేసి నడిచింది.

'సిస్టర్! ఫస్టు ఇయర్ బి. ఎస్సీ. రూమ్ ఎక్కడో చెప్తారా?' అడిగింది విజయ ఓ అమ్మాయిని.

'ఏమేవ్! నిన్ను నర్సును చేసేసింది' అందో పైట!

'నర్సమ్మా! జ్వరమొచ్చినట్లుంది చూడే' చెయి జాపింది ఓ గాంధిటెక్స్ చీర.

'ఏయ్ నర్స్! కాలేజిలో నీకేం పని. హాస్పిటల్‌కు వెళ్ళు కుర్ర డాక్టర్ ఎదురు చూస్తూంటాడు' అందో పంజాబి.

విజయ మౌనంగా నిలబడి వుంది.

అందరూ నవుతున్నారు.

విజయకు ఏం అర్థంకాలేదు,

'ఏం! నేను నీకు నర్సులాగ కనిపిస్తున్నానా? సిస్టర్ అంట సిస్టర్' కసురుకుంది ఆ అమ్మాయి.

'సారీ నా ఉద్దేశ్యం అదికదండి' చెప్పబోయింది విజయ.

'మరేమిటి?' ప్రశ్నించింది గుంపు.

'గౌరవంగా...' సంజాయిషీ ఇవ్వబోయింది.

'గౌరవమట గౌరవం ఏడ్చావులే' అన్నారు.

విజయకు ఏంచెయ్యాల్నో అర్థంకాలేదు. వారి దగ్గర నుండి బయటపడ్డానికి ప్రయత్నించింది. ఒక అడుగు ముందుకు వేసింది.

'ఏయ్ ఆగు!' అరిచారు అందరు.

విజయ నిలబడింది.

'ఎక్కడికే తప్పించుకుపోతున్నావ్! రా యిటు' ఆదేశించారు.



9, K. N. P. Colony
Dharapuram Road, TIRUPUR-638 608

THERE IS JOY

WHERE THERE IS




JOTHI

Engineering Works

INDUSTRIAL ESTATE,

MADURAI — 625 007

—ATHMAS

వాళ్ళ దగ్గిరికి నడిచింది విజయ.

'ఏమ్! నీ పేరేమిటి?'

'విజయలక్ష్మి!'

'ఏమ్! విజయలక్ష్మి అంట! ఎవరిని జయించావే ఆ పేరు పెట్టుకున్నావ్?'

'ఏం మాటలు రావా? లేకుంటే కొవ్వా...?'

'.........'

'నిన్నే! చెప్పు!'

'.........'

'బెల్లం కొట్టిన రాయిలా నిలబడ్డావ్! జవాబు చెప్పు' కసిరారు.

విజయకు కళ్ళలో గిరుక్కున నీళ్ళు తిరిగాయ్! ఏదో నవల్లో చదివింది రాగింగ్‌ను గురించి కానీ, మరీ ఇంతగా సాటి యువతి అనికూడా లేకుండా ఇంతగా అల్లరిపెట్టి ఏడిపిస్తారని అనుకోలేదు.

'పోనీలేవే పాపం కళ్ళలో నీళ్ళు వస్తున్నాయి' అంది ఒకత్తె.

'విజయలక్ష్మివి కదా! నీళ్ళు తిరగకూడదమ్మా! నీకు అపజయం వుండదు. ఏడ్వకు...ఏడ్వకు' హేళనగా అంది ఇంకొకత్తె.

'నెత్తిన్నే నీళ్ళకుండ పెట్టుకొని వచ్చినట్టుంది లేవే' అంది మరొకత్తె.

'.........'

విజయ మౌనంగా వుంది.

'ఇంక పోవమ్మా! 9—వ రూమ్‌లోకి వెళ్ళు! అదే మీ క్లాస్' అన్నారు.

* * *

విజయ రూమ్‌లోకి వెళ్ళింది. ఎవరో ఇద్దరు ముగ్గురు మాత్రమే కూర్చుని వున్నారు. అమ్మాయిలు ఎవరూ లేరు. అక్కడక్కడ కూర్చుని వున్న అబ్బాయిలు ఎవరి పనిలో వారు మునిగి వున్నారు. పోయి ఫస్టు డెస్కులో కూర్చుంది విజయ.

అక్కడక్కడ కూర్చునివున్న అబ్బాయిలు ఏదో వ్రాసుకుంటూ వుండటంవల్ల ఇది ఫస్టు ఇయరేనా? అనే డౌట్ వచ్చింది విజయకు. వారిని అడుగుదామని సన్నద్ధురాలైంది.

'అమ్మాయిలే ఆ విధంగా ఏడిపించారు. ఇంక వీళ్ళు అందులోనూ అబ్బాయిలు ఏడిపించకుండా వుండారా? అడగొద్దు' మనసు హెచ్చరించింది.

'ఫస్టు ఇయర్ అయితే నీలాగే వచ్చినవాళ్లు ఏం ఏడిపిస్తారు అడుగు' మరో ప్రక్క అంతరాత్మ.

'అడుగు...అడుగు'

'వద్దు...వద్దు'

'అడుగు అడుగు...వద్దు వద్దు.'

'అడుగు...వద్దు...అడుగు...వద్దు!'

చివరకు అడగలేకపోయింది.

'రెండు మూడు ఐదు' నిముషాలు దొర్లిపోతున్నాయ్! ఒక్కో నిముషం ఒక్కో యుగంగా గడుస్తోంది.

ఒక్కొక్కరే అబ్బాయిలు వస్తున్నారు. అమ్మాయిలు రావడంలేదు! పది నిముషాలు గడిచినై.

'గణగణ' బెల్ మ్రోగింది.

అమ్మాయిలు, అబ్బాయిలు హడావుడిగా క్లాస్‌లోకి వస్తున్నారు. వారి వెనకే ఓ నలభై ఏళ్ళ ఆయన బహుశా లెక్చరర్ కాబోలు అనుకుంది విజయ. అందరూ లేచి నిలుచున్నారు ఆయన వస్తూనే.

'సిడౌన్' ఆయన కుర్చీలో కూర్చున్నాడు.

'వన్, టూ, త్రీ' అటెండెన్స్ వేస్తున్నాడు ఆయన.

అపుడు తెలిసింది విజయకు ఖచ్చితంగా ఫస్టు ఇయర్ కాదని! అపుడే కొంతమంది అబ్బాయిలు, అమ్మాయిలు తనవైపు చూస్తూ గుసగుసలాడుకుంటున్నారు.

అటెండెన్స్‌వేసి లెక్చరర్ నిలబడ్డాడు లేచి.

'ఏమ్మా! నీవు కొత్తగా చేరావా?' విజయ నుద్దేశించి అడిగాడు ఆయన.


ఇది...ఇది ఫస్టు బియస్సీ' ఏదో చెప్పబోయింది.

ఇది సెకండియర్ క్లాస్! అయినా ఈ రూమ్ అని నీ కెవరు చెప్పారు?'

'బయట కొంతమంది అమ్మాయిలు'

వెనకనుంచి నవ్వులు వినిపిస్తున్నాయ్! అబ్బాయిలు ఏదో కామెంట్ చేస్తున్నారు.

'ఓహో అలానా? ఏడవ రూంలోకి వెళ్ళమ్మా' చెప్పారు ఆయన.




ఏడవ రూంలోకి వెళ్ళిందామె అప్పటికే అందరూ బయటికి వస్తున్నారు. అందరు బెరుకు బెరుకుగానే ఉన్నారు. విజయ ఒక అమ్మాయి దగ్గరకు పోయింది.

'సిస్ట...' అనబోయి 'ఏమండీ' అని పిల్చింది.

ఏమిటన్నట్లుగా చూసింది ఆమె!

'నా పేరు విజయ! ఫస్టు బి.ఎస్సీ. మీరు!'

మై నేమ్ ఈజ్ మాధవి! ఫస్టు బి.ఎస్సీ.' చెప్పింది.

'ఈ రోజు క్లాసెస్ అయిపోయాయా?' అడిగింది.

'టైమ్‌టేబిల్ చెప్పి వదిలేశారు. రేపట్నుంచి రెగ్యులర్‌గా జరుగుతాయట క్లాసెస్! ఈ రోజు అటెండెన్స్‌కూడా వెయ్యలేదు' చెప్పింది మాధవి.

'థాంక్స్!'

'నో మెన్షన్!'

ఇద్దరూ బయటకు నడిచారు. ఇంకా కొంతమంది బయట గుంపులు గుంపులుగా నిలబడివున్నారు. ఇద్దరూ నడుస్తున్నారు గత చదువును గురించి మాట్లాడుకుంటూ.

'ఫస్టు ఇయర్ చిలకలు బలేగున్నాయ్ గురూ!'

'చిలకలంటావేంటిరా ఫూల్! సీతాకోక చిలుకలురా!'

ఇద్దరూ నడుస్తున్నారు. కామెంట్సు వారికి వినిపిస్తున్నాయి! దగ్గరవుతోంది గుంపు.

'అదుగో గురూ చిలకలు!'

'ఆ చిలకలు ఫస్టు ఇయర్‌వేరోయ్!'

'అబ్బ ఏం బ్యూటి గురూ!'

'నోర్ముయ్‌రా! ఆ నడకచూడు అచ్చం వాణిశ్రీ నడకలా లేదు!'

[సశేషం]